# ఆర్‌బిసి విద్యార్థులకు ఎన్ఆర్ఐల చేయూత

ANDHA BHOOMI

హన్వాడ, ఫిబ్రవరి 20: మండల కేంద్రమైన హన్వాడలో సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌బిసి కేంద్రం విద్యార్థులకు ఎన్ఆర్ఐ రవిప్రకాష్ సోమవారం బట్టల పంపిణీ చేశారు. ఆర్‌బిసి కేంద్రంలోని 57మంది బాలబాలికలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బిసి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలమూర్ ఎన్ఆర్ఐ ఫోరం జిల్లా కో-ఆర్డినేటర్ రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధి కోసం జిల్లాకు చెందిన, రాష్ట్రానికి చెందిన ఎంతో మంది ఎన్ఆర్ఐలు సహకరిస్తారని తెలిపారు. స్వచ్ఛంద సంస్థను అన్ని ఎన్‌జీఓలు ఆదర్శంగా తీసుకోవాలని సలహానిచ్చారు. పాలమూర్ ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాలోని 600ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యాభివృద్ధిపై సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. తాము విదేశాలలో స్థిర పడ్డ స్వదేశాపై పుట్టిన గడ్డకు ఏదోవిధంగా సహకరించాలనే తపన ఉంటుందని ముఖ్యంగా బీద ప్రజల పిల్లలకు స్థిరస్థాయిగా గుర్తుండే విధంగా సహాయపడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. సేవాభారతి సంస్థ ఒక వ్యక్తికి సంబంధించిన సంస్థకాదని ఎవరైతే సేవాభావంతో ముందుకు వచ్చి ప్రజలకు సేవాచేయదల్సిన వారు ఈ సంస్థలో పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. పలు గిరిజన తాండా విద్యార్థుల కోసం సేవాభారతి త్వరలోనే మోబైల్ మెడికల్ అంబులేన్స్ సౌకర్యం చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఆర్‌బిసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసేందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెఘనాథ్‌రరెడ్డి, ఎన్ఆర్ఐ శ్రీదర్, ఎన్ఆర్ఐ సేవాభారతి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి ముకుందం, ఆర్‌బిసి కేర్‌టీచర్ వెంకటయ్య, ప్రధానోపాధ్యాయురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల అనందం**

ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేయటం పట్ల విద్యార్థులు ఎంతో అనందాన్ని పంచుకున్నారు. ఎన్ఆర్ఐలైన రవిప్రకాష్, మెఘనాథ్‌రెడ్డి, శ్రీదర్‌ల చేయూతతో కొంతమంది తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లల అనందానికి అంతుపట్టటం లేదు. ఎన్ఆర్ఐ రాకతో ఆర్‌బిసి కేంద్రంలో పండగ వాతావారణం నెలకొంది. రోజుకు ఒక పూట కూడ తినలేని పరిస్థితి తమ ఇండ్లలో ఉందని తమకు బట్టలు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న సమయంలో తమకు బట్టలు ఇచ్చిన పెద్దలకు పలు విద్యార్థులు దన్యవాదలు తెలిపారు. బట్టలు పంపిణీ చేసిన అనంతరం విద్యార్థుల అనందాన్ని చూసి ఎన్ఆర్ఐలు ఎంతో సంతోషంగా పిల్లలతో వారి వివరాలను అడిగి తెలుసుకుని ఇంకా సహకరిస్తామని మంచిగా చుదువుకోవాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఏది ఏమైన ఎన్ఆర్ఐల చేయూతతో ఆర్‌బిసి విద్యార్థులు నూతన బట్టలు దరించుకొని సంతోషపడుతూ పలువురి దృష్టిని ఆకర్షించారు.

# హన్వాడ సమాచారం

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

EENADU

హన్వాడ, ఫిబ్రవరి 20 (న్యూస్‌టుడే): మండల కేంద్రంలోని సేవాభారతి ఆధ్వర్యంలో ఆర్బీసీ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐలు శ్రీధర్ రెడ్డి, రవిప్రకాశ్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి సోమవారం 70 మంది విద్యార్థులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకు కావలసిన సహాయాన్ని తాము అందిస్తామన్నారు. ఈ ఏడాది 35 మంది అనాథ విద్యార్థులను దత్తత తీసుకొని వారిని చదివించనున్నామని,ఇందుకోసం పాలమూరు డాట్ కాం ద్వారా తమను సంప్రదించవచ్చని వారు పేర్కొన్నారు. సేవాభారతి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి ప్రతినిధులు వెంకటేశ్వర్లు, ఎం.వెంకటయ్య, ఎంపీటీసీ ఎం.బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిసి విద్యార్థులకు ఎన్ఆర్ఐల దుస్తుల పంపిణీ

ANDHRA PRABHA

హన్వాడ,ఫిబ్రవరి 20, (కెఎన్ఎన్): మండల కేంద్రంలోని సేవాభారతి ఆర్‌బిసి విధ్యార్థులకు ఎన్ఆర్ఐల ఆద్వర్యంలో సోమవారం దుస్థులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎన్ఆర్ఐలు శ్రీధర్‌రెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి చదువు ముఖ్యమని, విధ్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని సూచించారు. స్వచ్ఛందసంస్థలు ఒకే వ్యక్తికి సంబందించినవి కాకుండా సేవాభావంతో అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని వారు పేర్కొన్నారు. అక్షరాస్యతను పెంచేందుకు బాలకార్మికులకు హెల్త్‌క్యాంపులను ప్రవేశపెట్టనున్నట్లు వారు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలే కాకుండా సేవాభావంతో విధ్యాబివృద్ధికి ప్రతీ ఒక్కరు కంకణబద్దులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆర్‌బిసి నిర్వహాకులు డాక్టర్ వేంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిసిని సందర్శించిన ప్రవాస భారతీయ బృందం

ANDHRY JYOTHY

మంతటి(నాగర్‌కర్నూల్ రూరల్), ఫిబ్రవరి 20 (ఆన్‌లైన్): ప్రవాసాంధ్రుల బృందం సభ్యులు సోమవారం మండలంలోని మంతటిలో ఉన్న దేవానందనగర్ ఆర్‌బిసి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌బిసి కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు మైరెడ్డి రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌బిసిల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్‌ను చక్కగా రూపొందించుకోవాలని కోరారు. తల్లిదండ్రుల ప్రభావానికి బాలకార్మికులుగా మారకుండా ఆర్‌బిసిలలో చేరాలని ఆ విధంగా స్వచ్ఛంద సంస్థలు కూడా తోడ్పాటునందించాలన్నారు. ఆర్‌బిసిలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం ద్వారా చేయూతనందిస్తామన్నారు. దేవానందనగర్ ఆర్‌బిసిలో తమ సంస్థ నిధులతో బోరుబావిని త్రవ్వించనున్నట్లు రవిప్రకాష్‌రెడ్డి చెప్పారు. ఎస్‌ఎన్‌వి ట్రస్ట్ ద్వారా ఈర్ల వెంకటయ్య చేస్తున్న సమాజ సేవను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఎన్ఆర్ఐ బృందం సభ్యుల రాక సందర్భంగా ఆర్‌బిసి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు నరహరి శ్రీనివాస్, ఎం.ఎస్. వెంకటేష్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐ బృందం ఎదుట సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న ఆర్‌బిసి విద్యార్థులు